


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ మంగళవారం 25, మార్చి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-



## రాహుల్ గాంధీ పౌరసత్వం.. కేంద్రానికి 4 వారాల గడువు

అక్షర విజేత, హైదరాబాద్:

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పౌరసత్వంపై అలహాబాద్ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. నాలుగు వారాల్లో పౌరసత్వం అంశం తేల్చాలని కేంద్రానికి గడువు నిర్దేశించింది. అయితే కేంద్ర సర్కార్ 8 వారాల గడువు కోరగా.. నాలుగు వారాల గడువు ఇస్తూ.. తదుపరి విచారణను లక్నో బెంచ్ ఏప్రిల్ 21వ తేదీకి వాయిదా వేసింది. ఆలోగా స్టేటస్ రిపోర్ట్‌ను కేంద్రం కోర్టుకు సమర్పించాల్సి ఉంటుంది. రాహుల్ గాంధీ పౌరసత్వంపై కొన్నేళ్లుగా వివాదం నలుగుతూనే ఉంది.



### జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయండి
## స్పీకర్‌కు బిఆర్ఎస్ వినతి

అక్షర విజేత, హైదరాబాద్:

సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిపై ఉన్న సస్పెన్షన్ ఎత్తివేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిసి విజ్ఞప్తి చేశారు. స్పీకర్‌ను కలిసిన వారిలో జగదీశ్ రెడ్డి, హరీశ్‌రావు, కేటీఆర్, గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, కల్వకుంట్ల డాక్టర్ సంజయ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, కేపీ వివేకానంద, అనిల్ జాదవ్, చింతా ప్రభాకర్, మాణిక్ రావు ఉన్నారు.

-మిగతా2లో

## 'ఉస్మానియా' గొంతుపై సర్క్యులర్ కత్తి!

ఉస్మానియా విశ్వవిద్యాలయం వందేళ్లను పూర్తిచేసుకుని మరో ఎనిమిదేండ్లతో తన నూతన శకాన్ని ప్రారంభించింది. ఇది చరిత్రలో ఎన్నో ఘట్టాలను, అనేక మైలురాళ్లను అధిగమించి విద్యారంగాన్ని విస్తృతస్థాయిలో అభివృద్ధిపరచటంలో ముఖ్యమైన పాత్ర పోషించింది. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన విశ్వవిద్యాలయాల్లో ఒకటిగా పేరుగాంచింది. ఎంతోమందిని అత్యుత్తమ మేధావులుగా తీర్చిదిద్దింది. అలాంటి వర్సిటీలో మార్చి పదమూడున రిజిస్ట్రార్ పేరు మీద ఒక విచిత్రమైన సర్క్యులర్ జారీ అయింది. వర్సిటీలో ధర్నాలు, రాస్తారోకోలు చేయకూడదని, నినాదాలివ్వకూడదని ఆ సర్క్యులర్ సారాంశం. ఇది యూనివర్సిటీలో భావప్రకటన స్వేచ్ఛకు గొడ్డలిపెట్టు. 'ప్రజాపాలన' అంటే ఉద్యమాలకు పుట్టినిల్లయిన ఉస్మానియా గొంతు నొక్కడమా? వర్సిటీ అంటనే భిన్నభిప్రాయలను పంచుకునే కేంద్రం. ఇక్కడ జరిగే ప్రతి చర్య, లేదా కార్యక్రమం, విద్యతో సహా అందరిలో ఆలోచన శక్తిని పెంచేదే. అలాంటప్పుడు ఇలాంటి సర్క్యులర్‌ను అమలు చేయడం సరైందేనా? ఇప్పటికే ఈ సర్క్యులర్‌ని వెనక్కి తీసుకోవాలని పదిరోజులుగా విద్యార్థులు ఉద్యమిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.

-మిగతా2లో

ఎడిటర్ డా॥.అనిల్ కుమార్



## హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నిక షెడ్యూల్ విడుదల

అక్షర విజేత, హైదరాబాద్:

హైదరాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. మార్చి 28న నోటిఫికేషన్ విడుదలకానుండగా.. ఏప్రిల్ 23న పోలింగ్, 25న ఓట్ల లెక్కింపు జరగనుంది. మే 1తో ఎమ్మెల్సీ ప్రభాకర్ పదవీకాలం ముగియనుంది.






## కేసీఆర్ వెంటే మేమంతా..!

- బీఆర్ఎస్ పాలనలోనే మా గ్రామం సుభిక్షం!
- 25 వసంతాల ఆవిర్భావ సభకు ఊరంతా తరలి వెళ్తాం
- స్పష్టం చేసిన ఆదిలాబాద్ జిల్లా ముఖరాకె గ్రామ ప్రజలు
- ఓరుగల్లు సభ నిర్వహణ ఖర్చులకు రూ.1,02,003 విరాళం
- పంట చేనులో మాజీ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

వివరాలు 4లో..

# అన్వేషణ ఆగదు.. టన్నెల్లో రెస్క్యూ యథాతథం



- రిస్క్ చేయలేమని చేతులెత్తేసిన రెస్క్యూ సిబ్బంది
- లభించని ఏడుగురి ఆచూకీ
- తట్టబుట్ట సర్దుకుంటున్న సహాయక సిబ్బంది
- రెస్క్యూ ఆపరేషన్ జరగాల్సిందేనని సీఎం ఆదేశం

అచ్చంపేట, హైదరాబాద్,

నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంటలోని శ్రీశైలం ఎడమకాలువ గట్టు ఎస్ఎల్‌బీసీ సొరంగంలో రెస్క్యూ ఆపరేషన్ లో ఊగిసలాటకు సీఎం రేవంత్ రెడ్డి బ్రేక్ వేశారు. అసెంబ్లీలో సాయంత్రం సహాయక చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను అధికారులు సభ్యులకు చూపించారు. అనంతరం సహాయక చర్యలపై ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రసంగించారు. అలాగే టన్నెల్ వద్ద లోపలకు వెళ్లకుండా గోడ నిర్మాణానికి సిద్ధపడగా..

-మిగతా2లో

## పారా క్రీడాలలో... నేత్ర విద్యార్థుల ప్రతిభ

### జాతీయ పోటీలలో ఏడు పతకాలు కైవసం

వివరాలు 2లో..




## హైడ్రా పేరుతో దందా చేస్తే జైలుకే...



### హైడ్రా చీఫ్ రంగనాథ్ వార్నింగ్

అచ్చంపేట, హైదరాబాద్,

హైడ్రా పేరుతో ఇక సెటిల్‌మెంట్లు చేస్తే ఊరుకునేది లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. వంశీరామ్ బిల్డర్స్‌పై ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేసిన ఫిర్యాదు అందిందని తెలిపారు. ఈ విషయంపై చర్యలు ప్రారంభించినట్లు చెప్పారు. నేడు ఆయన తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, ఒక్క వంశీరామ్ బిల్డర్స్ మాత్రమే

-మిగతా2లో




## భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

అచ్చంపేట, హైదరాబాద్,

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఆరో సెషన్ లోనూ లాభాలతో ముగిశాయి. బ్యాంకింగ్ సూచీ మార్కెట్లను ముందుండి నడిపించింది. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 1,078 పాయింట్ల భారీ లాభంతో 77,984కి చేరుకుంది. నిఫ్టీ 307 పాయింట్లు పెరిగి 23,658కి ఎగబాకింది.

# పారా క్రీడాలలో... నేత్ర విద్యార్థుల ప్రతిభ



**అక్షర విజేత,ఢిల్లీ:**

ఢిల్లీలో జరిగిన 2వ "ఖేలో ఇండియా-2025" పారా క్రీడలలో నేత్ర విద్యాలయం క్రీడాకారులు ఏడు పతకాలు దక్కించుకున్నారు.. ఢిల్లీ వేదికగా, జవహర్ లాలా నెహ్రూ స్టేడియంలో ఈ నెల 21 నుండి 23 వరకు "ఖేలో ఇండియా-2025" పారా గేమ్స్ నిర్వహించారు.. ఈ పోటీలలో త్రిదండి చిన్నజీయర్ స్వామి వారి ఆధ్వర్యంలో నడుస్తున్న మన నేత్ర విద్యాలయం విద్యార్థులు వివిధ క్రీడా విభాగాలలో పోటీ పడ్డారు. ఈ పోటీలలో రెండు స్వర్ణాలు, అయిదు రజితాలతో మొత్తం ఏడు కైవసం చేసుకున్నారు. ఇండియా స్పోర్ట్స్ అథారిటీ వారు నిర్వహించిన ఈ పోటీలో భారతదేశంలోని 29 రాష్ట్రాలు పాల్గొనగా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలు 10 పతకాలను సాధించాయి. అందులో "7" పతకాలను మన నేత్రవిద్యాలయం విద్యార్థులు సాధించటం విశేషం.




# అన్వేషణ ఆగదు.. టన్నెల్లో రెస్క్యూ యథాతథం

రెస్క్యూ బృందాలు కూడా తట్టబుట్ట సర్దుకుని రెడీ అయ్యారు. ఇంకా రెస్క్యూ ఆపరేషన్ చేయలేమని చేతులెత్తేశారు. ఒకవేళ చేస్తే రెస్క్యూ సిబ్బంది ప్రాణాలకు ముప్పు వాటిల్లనుందని నిపుణులు హెచ్చరించారు. ఈ క్రమంలో సహాయక చర్యలు నిలిపివేసే అవకాశాలు ఉన్నట్లు అందరూ నిర్ధారించుకున్నారు. ఇంతలోనే ఈ సమీక్ష సమావేశం అనంతరం అనూహ్యంగా సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. రెస్క్యూ ఆపరేషన్ ను కొనసాగించాల్సిందేనని, ఏడుగురి మృతదేహాలకు అన్వేషణ కొనసాగాల్సిందేనని స్పష్టం చేశారు.

**నిరంతర పర్యవేక్షణకూ ఐఏఎస్ అధికారి**

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్లో జరిగిన ప్రమాద ఘటనలో సహాయక చర్యలను కొనసాగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని ఆదేశించారు. ఎస్ఎల్బీసీ ప్రమాద ఘటనలో ఇప్పటివరకు జరిగిన సహాయక చర్యల్లో పురోగతిని ముఖ్యమంత్రి సహచర మంత్రివర్గ సభ్యులు ఇతర ఉన్నతాధికారుల సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు ఇప్పటివరకు చేపట్టిన చర్యలను వివరించారు. నిపుణుల కమిటీ సూచనలను తీసుకుంటూ కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు తీసుకుని రెస్క్యూ ఆపరేషన్లో ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఆయా విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**నెల రోజుల రెస్క్యూ ఆపరేషన్ లో**

సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులను రక్షించేందుకు చేపట్టిన రెస్క్యూ ఆపరేషన్ నెల రోజులకు చేరుకుంది. రెస్క్యూ ఆపరేషన్లో ఎరక్టర్ ఆపరేటర్ గురుప్రీత్ సింగ్ మృతదేహం మాత్రమే లభ్యం కాగా, మిగతా ఏడుగురు ఆచూకీ లభించలేదు. వీరి ఆచూకీ కోసం నెల రోజులపాటు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డి ఆర్ఎఫ్, సింగరేణి, ర్యాట్ హెూల్ మైనర్స్, హైడ్రా, రోబోటిక్ ఇంజనర్లతో పాటు ఆర్మీ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**35 మీటర్ల దూరంలో శిథిలాలు**

రెస్క్యూ ఆపరేషన్లో ఆదివారం చివరి 35 మీటర్ల దూరంలో సొరంగంలో పేరుకుపోయిన భారీ శిథిలాలు, మట్టి, పెద్ద పెద్ద బండరాళ్లను 4 జేసీబీలతో తొలగిస్తూ, మట్టిని కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు తరలిస్తూ, కత్తిరించిన టీబీఎం అవశేషాలను లోకో ద్వారా సొరంగం ముఖద్వారం వద్దకు బయటకి పంపిస్తూ దుర్ఘటన చోటు చేసుకున్న చివరి 40మీటర్ల దూరం వరకు రెస్క్యూ బృందాలు అతికష్టం మీద చేరుకున్నాయి. అయినా సరే ఏడుగురి ఆచూకీ కానీ, వారి వస్తువులు, ఆనవాళ్లు కానీ లభించలేదు. ఒకవేళ వారు మరణించినట్లయితే వారి ఎముకలు, ఆనవాళ్లు కూడా దొరకలేదు.

చేతులెత్తేసిన రెస్క్యూ బృందాలు%ో

%సొరంగంలో చివరి 35మీటర్ల దూరానికి చేరుకున్న రెస్క్యూ బృందాలకు 5మీటర్ల దూరంలో టీబీఎం చివరి బిట్ మీద భారీగా కొండ చరియలు పూర్తిగా ఆవహించుకొని పోవడం, వాటిని తొలగిస్తే పైనుండి కొండచరియలు మరింత పడి పూడుకుపోయి రెస్క్యూ టీమ్ సభ్యులను కూడా కప్పేసే ప్రమాదం వుండడం, మట్టిని తొలగించే కొద్ది భారీగా వస్తున్న నీటి ఉధృతి కూడా సహాయక చర్యలకు ఆటంకం కలిగిస్తుండడంతో రెస్క్యూ బృంద సభ్యులు చేతులెత్తాశారు.

# 'ఉస్మానియా' గొంతుపై సర్క్యులర్ కత్తి!

రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటగా వివక్షకు గురైంది యూనివర్సిటీ విద్యనే. గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో యూనివర్సిటీల మీద వివక్ష చూపి ఫ్యాకల్టీ రిక్రూట్మెంట్ చేయలేదు, సరిపడా నిధులు కూడా ఇవ్వలేదు. రాష్ట్రంలో 1880కి పైగా ప్రొఫెసర్, అసోసియెటెడ్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తమది ప్రజాపాలనగా చెప్పుకునే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కూడా ఉస్మానియా ప్రతిష్టను దెబ్బతిసే ప్రయత్నం జరుగుతున్నది. అదే రీతిలో వర్సిటీ పట్ల వివక్ష కొనసాగుతున్నది.అయితే ఇక్కడ పరిష్కరించాల్సిన అంశాలు అసంఖ్యాకంగా ఉన్నాయి. వాటిని పరిష్కరించడటానికి బదులు వాటిని ఉద్దేశపూర్వకంగానే పెడదారిన పెట్టి ఉన్నత విద్యను రోజు రోజుకు బలహీనపరుస్తున్నది. తెలంగాణలో అన్ని యూనివర్సిటీలో అరకొర వసతులతో నడుస్తున్నప్పటికీ, అవి అందించే విద్యానాణ్యత పెద్ద సవాలుగా మారింది.యూనివర్సిటీల్లో విద్యా ప్రమాణాలను కొనసాగించడానికి నిరంతరం పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ ఉద్యమాల్ని అణిచేసేందుకు సర్క్యులర్ అనే వాదన కూడా జరుగుతున్నది.

వాస్తవానికి ఓయూ ఒక విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నది. ఒక క్లాసురూమ్ ఫంక్షన్ జరగడానికి సరిపడా నాలెడ్జ్ రిసోర్సెస్ లేక దాదాపు దశాబ్దం దాటింది. మొత్తం కాంట్రాక్టు ఫాకల్టీతో యూనివర్సిటీ నడుస్తున్నది. క్లాసురూమ్ ఫంక్షన్ ఆగిపోయి చాలా కాలమవుతున్నది. ప్రస్తుతం యూనివర్సిటీకి వస్తున్న విద్యార్థుల్లో మెజార్టీ విద్యార్థులు చక్కటి ఆంగ్లభాష పరిజ్ఞానంతో వస్తున్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుత విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో ముందున్నారు. వారు అసంతృప్తితో తరగతి మొఖం చూడటానికి ఇష్టపడటం లేదు.కరోనా కాలంలో కోల్పోయిన రెండేళ్ల కాలాన్ని రీసెర్చ్ చేసుకోవడానికి అన్ని యూనివర్సిటీలు రెండేళ్ల సమయాన్ని ఇచ్చినప్పటికీ, ఓయూ మాత్రం ఇవ్వడం లేదు. పీహెచ్డీ పరిశోధనలకు డెడ్లైన్ పేరుతో అధికారులు ఆటంకపరుస్తున్నారు. సబ్మిషన్ చేసుకోవడానికి కూడా అవకాశం కల్పించటం లేదు. ఇది యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిబంధనలకు పూర్తి విరుద్ధం. యూనివర్సిటీ విద్య అనేది విద్యార్థి భవిష్యత్తులో విలువైన ఘట్టం. వారు ఎంచుకున్న రంగంలో అధునాతన జ్ఞానం, నైపుణ్యాలను అందిపుచ్చుకోవడానికి, అలాగే ఏదైనా వృత్తిలో విజయం సాధించడానికి అవసరమైన విమర్శనా త్మక ఆలోచన, జ్ఞానాన్ని సామాజిక నైపుణ్యాలను పెంపొం దించుకోవడంలో విశ్వవిద్యాలయ విద్య సహాయపడుతుంది.

యూనివర్సిటీ వ్యవహారాల్లో రాజకీయ జోక్యం మితిమిరింది. ఇది చాలా సమస్యాత్మకమైనది. ఎందుకంటే ఇది ఉన్నత విద్య స్వయం ప్రతిపత్తిని, విద్యా సమగ్రతను పారదర్శకత లేకుండా చేస్తున్నది. వివిధ సమీకరణల పేరుతో అర్హతలేని వ్యక్తులను వీసీలుగా నియ మిస్తున్నది. వారి చేత యూనివర్సిటీల్లో వివిధ అకాడమిక్ స్థానాల్లో నియమించబడిన వారు సైతం విద్యార్థి వ్యతిరేకవిధానాలను అమలు పరుస్తున్నారు. దీనివల్ల యూనివర్సిటీ విద్య ప్రమాణాలు దారుణంగా దిగజారడమే కాకుండా యూనివర్సిటీలు స్వయం ప్రతిపత్తి కోల్పోతున్నాయి.ఈ సంక్షోభం అధిగమించలేనిది కాదు. విశ్వవిద్యాలయాలు తాత్విక సంప్రదాయాన్ని నూతన ఆవిష్కరణలతో సమతుల్యం చేసుకోవాలి. యూనివర్సిటీ అభివృద్ధిలో విద్యార్థులను భాగస్వామ్యం చేసుకోవాలి. వైస్ ఛాన్సలర్ విద్యార్థులకు అందుబాటులో ఉండాలి. వ్యవస్థ రగిలిస్తున్న ఉద్యమాలపై విద్యార్థులు స్పందించి ఉద్యమిస్తున్నప్పుడు వారి ఆవేదనను అర్థం చేసుకోవాలి. ఓయూ అనేది ఒక నిరంతర సంఘర్షణ కేంద్రం. ఇది సామాజిక, అస్తిత్వ, రాజకీపరమైన చర్చలకు నెలవు. కాలానుగుణంగా వస్తున్న మార్పులతో ఇక్కడి విద్యార్థి సంఘాల మధ్య ఉద్యమించే స్వభావాలు మారాయి కావచ్చు. కానీ అణచివేత, అన్యాయాల పట్ల ఒకే పద్ధతిలో ఉద్యమిస్తున్నాయి. కనుక భావప్రకటన స్వేచ్ఛకు విరుద్ధమైన సర్క్యులర్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి.

## జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయండి

# స్పీకర్కు బిఆర్ఎస్ వినతి

శాననసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ గడ్డం ప్రసాద్కుమార్ ఈ నెల 13న అసెంబ్లీలో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సెషన్ పూర్తయ్యే వరకు సభ నుంచి జగదీశ్రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు పేర్కొన్నారు. దీంతో ఈ బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకు జగదీశ్రెడ్డి సభకు హాజరయ్యే అవకాశం లేదు. దీంతో ఆయనపై విధించి సస్పెన్సన్ ను ఎత్తివేయాలని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు స్పీకర్ ను అభ్యర్థించారు.

# హైడ్రా పేరుతో దందా చేస్తే జైలుకే...

గాకుండా, రాజ్పుష్ప వంటి బిల్డర్స్కు కూడా బఫర్ జోన్లలో డంపింగ్ చేశారని రంగనాథ్ తెలిపారు. వారందరికి ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. హై డ్రా పేరుతో సెటిల్ మెంట్లు చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే చాలా కేసులు నమోదయ్యాయని అలాంటి అధికారులు ఉంటే ఉద్యోగం నుంచి తొలగిస్తామని రంగనాథ్ వార్నింగ్ ఇచ్చారు.

# రాహుల్ గాంధీ పౌరసత్వం.. కేంద్రానికి 4 వారాల గడువు

ఆయన బ్రిటన్ పౌరుడని, భారత పౌరసత్వాన్ని రద్దు చేయాలంటూ బీజేపీ నేత సుబ్రహ్మణ్య స్వామి, కర్ణాటకకు చెందిన బీజేపీ కార్యర్త విఘ్నేశ్ శిశిర్ వేసిన పిటిషన్లపై తాజాగా అలహాబాద్ హైకోర్టు ఆదేశాలిచ్చింది. ఓ బ్రిటన్ కంపెనీకి రాహుల్ గాంధీ డైరెక్టర్, సెక్రటరీగా ఉన్నారని ఆ కంపెనీ వార్షిక నివేదికలో తనను తాను బ్రిటిష్ పౌరుడిగా గాంధీ పేర్కొన్నట్లు స్వామి తెలిపారు. ఈ క్రమంలో వేరే దేశంలో పౌరుడిగా ఉన్న వ్యక్తి ఆ దేశ పౌరసత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

# ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**అక్షర విజేత సిద్ధిపేట**

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లా అదనపు కలెక్టర్లు గరీమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్ లతో కలిసి ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా అధికారుల ను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి పలువురు అర్జిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో భూ సంబంధిత, హౌసింగ్, ఆసరా పింఛన్ల మరియు ఇతర అర్జిలు మొత్తం 71 వచ్చాయి. అర్జిదారులకు న్యాయం చేసి తిరిగి అర్జి పెట్టుకోకుండా పని చెయ్యాలని అధికారులను ఆదేశించారు.ఇట్టి కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పల్లెల్లో రోగులకు గ్రామీణ ప్రైవేటు ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యులు మెరుగైన వైద్య సేవలు

**-కోవిడ్ లో ప్రజలకు అందుబాటులో గ్రామీణ వైద్యులే**

**-కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి.**



**అక్షర విజేత, రాయికల్:**

వైద్యులకు అనుబంధంగా వైద్య సేవలు అందించడంలో గ్రామీణ వైద్యుల పాత్ర ఎంతో ముఖ్యమని అధికారికంగా ప్రభుత్వం శిక్షణ అందించాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం రాయికల్ మండల గ్రామీణ వైద్యుల నూతన కార్యవర్గానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామీణ వైద్యులకు శిక్షణ అందించి, అవగాహన కల్పించినట్లు తెలిపారు.మెరుగైన వైద్య సేవల కోసం పల్లెల్లో రోగులకు అవగాహన కల్పిస్తూ,గ్రామీణ వైద్యులు దిశా నిర్దేశం చేయడంతో సకాలంలో వైద్య సేవలు అందుతున్నాయనీ అన్నారు.కోవిడ్ సమయంలో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో గ్రామీణ వైద్యుల సేవలు వెలకట్టలేవని వారి త్యాగాలకు గుర్తింపుగా ఆర్.ఎం.పి పి.ఎం.పి లకు ఆటంకం కలగకుండా ప్రభుత్వం పునరాలోచన చేసి, శిక్షణ అందించి, సర్టిఫికెట్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి, బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,ఎద్దండి దివాకర్,తలారి రాజేష్,పొన్నం శ్రీకాంత్,షాకీర్,ఆంజనేయులు,మురళి,రాజేష్,గుమ్మడి సంతోష్,అశోక్, ఆర్.ఎం.పి పిఎంపీల మండల అధ్యక్షుడు చెలిమెల మల్లేష్,ప్రధాన కార్యదర్శి రొట్టె శ్రీధర్, కోశాధికారి యం. డి.సామీర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీగా మారిన బిచ్కుంద

**అసెంబ్లీలో మంత్రి శ్రీధర్ బాబు ప్రకటన**

**ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్న ఎమ్మెల్యే**

**అక్షర విజేత బిచ్కుంద**



కామారెడ్డి జిల్లా బిచ్కుంద గ్రామం మున్సిపాలిటీగా మారింది. మంత్రి శ్రీధర్ బాబు బిచ్కుంద గ్రామాన్ని మున్సిపాలిటీగా ప్రకటిస్తున్నట్టు అసెంబ్లీలో ప్రకటించారు. దీంతో బిచ్కుంద గ్రామ ప్రజలు సంతోషంలో మునిగిపోయారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జుక్కల్ శాసనసభ్యులు తోట లక్షల కాంతారావుకు పాలాభిషేకం చేశారు. అనంతరం గ్రామంలో పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్లికార్జున అప్ప, అధ్యక్షులు గంగాధర్, మైనారిటీ నాయకులు సీనియర్ పాషా సెట్, పట్టణ అధ్యక్షులు సాహెల్ సెట్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిని అశోక్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు యోగేష్ సెట్, పొగడ మీది సాయిలు, హాజీ బాల్రాజ్, నౌషా నాయక్, కొంద్ర బాలకృష్ణ, అజీమ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ మండల ఆర్.ఎం.పి, పి ఎం.పి ప్రైవేటు వైద్యుల నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ అభినందనలు

**అక్షర విజేత, రాయికల్:**

రాయికల్ మండల ఆర్.ఎం.పీ.,పి.ఎం.పీ. నూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్లో ఎమ్మెల్యేడా :సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలవగా, నూతన కార్యవర్గాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.రాయికల్ మండలంలో అర్.ఎం.పీ., పి.ఎం.పీ. సంఘ భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరగా,సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే,నిధుల కేటాయింపుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, రాయికల్ మండల అధ్యక్షులు చెలిమెల మల్లేశం,ప్రధాన కార్యదర్శి రొట్టె శ్రీధర్, కోశాధికారి ఎండి సమీర్, గౌరవ అధ్యక్షులు కటకం శ్రీనివాస్,మహేందర్ బాబు, ప్రవీణ్, సీనియర్ సభ్యులు వెంకటేశ్వర్ మోర,అర్.ఎం.పీ., పి.ఎం.పీ. సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాత కక్షలతో అడ్వకేట్ హత్య

**రంగారెడ్డి కోర్టులో అడ్వకేట్ ఇజ్రాయిల్**
**చంపపేట్ ఈస్ట్ మారుతి నగర్‌లో నివాసం ఉంటున్న అడ్వకేట్ ఇజ్రాయిల్**





అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామానికి చెందిన అడ్వకేట్ ఇజ్రాయిల్ పై ఉదయం బైక్ పై వెళు తుండగా కత్తులతో దాడి. చేసిన దస్తగిరి,తీవ్రంగా గాయపడిన బాధితుడిని కాంచన్ బాగ్ ఆసుపత్రికి తరలింపుచికిత్స పొందుతూ మృతినిందితుడు ఎలక్ట్రీషియన్ దస్తగిరి గా గుర్తింపు ఓ మహిళ ను నిందితుడు వేధింపులకు పాల్పడుతుండంతోఇంటి యజమాని అయిన అడ్వకేట్ ను బాధితురాలు ఆశ్రయించింది.దీనితో పోలీసులకు వారం రోజుల క్రితం మహిళ పిర్యాదు చేసిందిదీనితో అడ్వకేట్ పై కక్ష పెంచుకొని దారి కాచి బైక్ పై వెళుతున్న అడ్వకేట్ పై కత్తి తో దాడి చేశాడు,

## గగన్ పహాడ్‌లో అక్రమ షెడ్ల జాతర

**నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు**
**నోటీసులు ఇచ్చిన స్పందించని సదరు వ్యక్తి**



అక్షర విజేత రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ జి హెచ్ ఎం సి సర్కిల్ పరిధిలోని గగన్ పహాడ్ పారిశ్రామిక వాడలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాల షెడ్డులు విచ్చలవిడిగా వెలుస్తున్నారు.ఈ అక్రమ షెడ్లకు టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు జారీ చేసినా సదరు వ్యక్తులు స్పందించకుండా చకచకా షెడ్ల నిర్మాణాలు చేపడుతూ అధికారులకు సవాలు విసురుతున్న వైనం. ఇప్పటికైనా అధికారులు అక్రమ షెడ్ల నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



## మహిళ కడుపులో నుంచి 4 కిలోల కంతి తొలగింపు

**బేన్నేట్ హాస్పిటల్ డాక్టర్ సాదుసత్యానాథ్**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

గత శుక్రవారం ఒక మహిళ కడుపులోని దాదాపు 4 కిలోల కంతిని వైద్య శస్త్రచికిత్సలు చేసి తొలగించడం జరిగిందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సాదుసత్యానాథ్ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కొత్తగడికి చెందిన ఒక మహిళ కడుపు నొప్పితో వికారాబాద్ లోని బేన్నేట్ హాస్పిటల్ కి రావడం జరిగిందని,ఆమెకు అన్ని రకాల పరీక్షలు,టెస్టులు,స్కానింగ్ చేయడం జరిగిందన్నారు.స్కానింగ్ చేసిన తరువాత ఆమె కడుపులో కంతి ఉందని గుర్తించి గంట పాటు శ్రమించి శస్త్రచికిత్సలు చేసి కంతిని తొలగించడం జరిగిందన్నారు.ఆమె ప్రస్తుతం కొలుకుంటుందని తెలియజేశారు.గతంలో ఇలాంటి చికిత్సలు చేశామని,కార్పొరేట్ ఆసుపత్రిలకు దీటుగా తమ ఆసుపత్రిలో చికిత్సలు చేస్తామన్నారు.ఈ కంతి తొలగింపు చికిత్స చూసిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ద్వారక్ నాథ్ రెడ్డి అభినందించినట్లు తెలిపారు.పేద ప్రజలకు మంచి వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో ఆసుపత్రిని నడుపుతునట్లు చెప్పారు.

## బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ప్రత్యేక బృందం

- పెచ్చులుడుతున్న ఆసుపత్రి భవనం
- డ్రెస్ కోడ్ లేకుండా సిబ్బంది విధులు
- ఒకే బెడ్ పై ఇద్దరు పెషేంట్లు చూసి షాక్





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ప్రత్యేక బృందం సోమవారం సందర్శించింది. ఆసుపత్రిని తనిఖీ చేసిన బృందానికి సమస్యలు చూసి షాక్ కు గురయ్యారు. ఆసుపత్రి లోఐ సి యూ రూంకు తాళం వేసి ఉండడం,ఆసుపత్రి లో పని చేసే స్టాఫ్ కు డ్రెస్ కోడ్ లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రి భవనం లోపల పెచ్చులుడుతున్న స్లాబ్ ఉండడం, ఒకే బెడ్ పై ఇద్దరు పెషేంట్లు చూసి షాక్ కు గురయ్యారు. ప్రత్యేక బృందానికి రోగులు వైద్యులు యాసిన్ రాజ్, సిబ్బంది తీరు పై వారి దృష్టికి తీసుకువచ్చారు. నిజామాబాద్ పార్లమెంట్ తెలుగు యువత బోధన్ ఇంచార్జ్ ఎత్తోండ రాజేందర్ ప్రత్యేక బృందానికి ఆసుపత్రిలో నెలకొన్న ఇబ్బందులను, సమస్యలపై ఫిర్యాదు చేశారు.

# ప్రజావాణికి 116 ఫిర్యాదులు



**ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి**
**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజా వాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 116 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు,ఆసరా పెన్షన్లు , ఇరిగేషన్ , భూ సర్వే ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ ఆదేశించారు. భూ సమస్యలకు (స్తానిక సమస్తలు ) సుదీర్, ఆర్ డి ఓ వాసు చంద్ర, సెక్షన్ సూపరింటెండెంట్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పోలీసుల విధులపై అవగాహన కల్పించిన ఎస్సై ఎస్ఎం నవీద్




అక్షర విజేత కృష్ణ

కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలోని కున్సి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు పాఠ్యాంశంలో భాగంగా సోమవారం ఉదయం కృష్ణ పోలీస్ స్టేషన్ కు రావడం జరిగింది అని ఈ సందర్భంగా కృష్ణ ఎస్సై నవీద్ పోలీస్ స్టేషన్లో పోలీసులు నిర్వహించే విధుల పైన అవగాహన కల్పించారు.

పోలీసులు నిర్వర్తించే విధుల పైన, అత్యవసర సమయంలో డయాల్ 100 కాల్స్ పై, పోలీస్ స్టేషన్లో వైర్లెస్ కమ్యూనికేషన్ ద్వారా సమాచారం చేరవేసే విధానం, పోలీస్ స్టేషన్లో (5 విధానం) ఆఫీస్ ఫైల్స్ క్రమబద్ధతిగా ఉంచే విధానం, జనరల్ డైరీ, ఏ విధంగా నమోదు చేస్తారని, ఎలాంటి కేసులు ఎక్కువగా వస్తాయి అని, పోలీస్ పెట్రోలింగ్ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు తీసుకుంటున్న చర్యల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే ప్రస్తుతం సైబర్ నేరాలు పెరిగిపోతున్నందున సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతున్నాయని విద్యార్థులకు వివరించారు సైబర్ నేరానికి గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని కోరారు. విద్యార్థులు మీ ఇంటి పక్కల మీ బంధువులు స్నేహితులు సైబర్ క్రైమ్ గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పించారు. అలాగే బాల్య వివాహాలు, అపరిచిత వ్యక్తుల నుండి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని, సెల్ఫోన్ అధిక వినియోగం వల్ల ఏర్పడే అనార్థాలు, బాల కార్మిక వ్యవస్థ, పోలీస్ చట్టాల పైన విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులు చిన్నతనం నుండి చదువుపై శ్రద్ధ పెట్టి బాగా చదువుకోవాలని, ఉన్నత చదువులు చదివడం వల్ల మంచి ఉద్యోగాలు వస్తాయని, తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు డ్రగ్స్ గంజాయి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ నవీద్ పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# కేసీఆర్ వెంటే మేమంతా..!

**అక్షరవిజేత, ఉమ్మడి ఆదిలాబాద్,**

ఆ గ్రామమంతా ఒక్కటైంది!.. అదే ఆదిలాబాద్ జిల్లా ముఖరా-కె గ్రామ ప్రజలు. బీఆర్ఎస్ పాలనలోనే గ్రామం సుభిక్షంగా ఉండేదని.. 25 ఏళ్ల వసంతాల ఆవిర్భావ సభకు ఊరంతా తరలి వెళ్తామని, ఓరుగల్లులో నిర్వహించే 25 వసంతాల పార్టీ ఆవిర్భావ సభ నిర్వహణ ఖర్చులకు రూ.1,02,003 విరాళంగా ఇస్తున్నామని ముఖరా - కె గ్రామ ప్రజలు ప్రకటించారు. సోమవారం పంట చేనులో సమావేశమై కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేసీఆర్ పాలనలోనే ముఖరా కె గ్రామం అద్భుతమైన ప్రగతి సాధించి దేశంలోనే ఆన్లైన్ లావాదేవీల్లో ఆదర్శంగా నిలిచిందని మాజీ సర్పంచ్ మీనాక్షి సుభాష్ గాడ్గే తెలిపారు. ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందాయని , రైతుబంధు రుణమాఫీ అందరికీ అమలు చేయడం వల్లే రైతులు సుభిక్షంగా ఉన్నారని తెలిపారు.

**కేసీఆర్ రుణం తీర్చుకుంటా**

పదేళ్లు కేసీఆర్ మమల్ని అన్నిరంగాల్లో అభివృద్ధి బాటలో నడిపారని, ఇప్పుడు తాము కేసీఆర్ రుణం తీర్చుకునేందుకు ఏప్రిల్ 27 న ఓరుగల్లు లో నిర్వహించే బహిరంగ సభకు విరాళం ప్రకటించామని గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులందరు కలిసి రూ. 1,02,003 విరాళాన్ని పార్టీ ప్రెసిడెంట్ కేసీఆర్ కు అందజేయాలనీ నిర్ణయించినట్టు గ్రామస్తులు తెలిపారు. ఈ మేరకు లక్షా రెండువేల మూడు రూపాయల చెక్కును వర్కింగ్ ప్రెసిడెంట్ కు అందించాలని గ్రామస్తులు విరాళాన్ని మాజీ సర్పంచ్ మీనాక్షికి అందించారు. ముఖర గ్రామానికి అభివృద్ధి బాటలు వేసిన కేసీఆర్ వెంటే నడుస్తామని ప్రతిజ్ఞ చేశారు. 25 వసంతాల పార్టీ ఆవిర్భావ సభ విజయవంతం చేసేందుకు ఈనెల 27న అందరం కలిసి వెళ్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాడ్గే మీనాక్షి, మాజీ ఎంపీటీసీ గాడ్గే సుభాష్, రైతులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ కార్యక్రమానికి బయలుదేరిన యూఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా నాయకులు



## నూతన విద్య విధానానికి వ్యతిరేకత సిద్దిపేట్ యుఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు

**అక్షర విజేత సిద్దిపేట**

భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా, నూతనంగా తెచ్చిన యూనివర్సిటీ గైడెన్స్ (యూజిసి) కి వ్యతిరేకంగా దేశ రాజధాని ఢిల్లీ గడ్డ పైన నిర్వహించబోయే కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా యుఎస్ఎఫ్ఐ నాయకులు బయలుదేరారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షకార్యదర్శులు గుడికందుల రవి, చంద్లాపురం మధు లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యను ప్రైవేటీకరణ చేసే కుట్ర జరుగుతుందని దీనిని తిప్పి కొట్టే దిశగా విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఉమ్మడి జాబితాలో ఉన్నటువంటి విద్యను కేంద్రీకరణ దిశగా తీసుకువెళ్లే ప్రయత్నం జరుగుతుందని, దేశవ్యాప్తంగా నూతన విద్యా విధానంలో భాగంగా తీసుకొస్తున్న ప్రతిపాదనలు ప్రాథమిక సూత్రాలను ఉల్లంగించటమేనని, దేశవ్యాప్తంగా యూనివర్సిటీలలో వైస్ ఛాన్సలర్ నియామకాన్ని కేంద్రీకరించే దిశగా చేసే నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమైన చర్య అని ఇది రాజ్యాంగం రాష్ట్రాలకు కల్పించిన హక్కులను కాలరాయటమే అని రాజ్యాంగ హక్కులను హరించే దిశగా యూనివర్సిటీల ను కాషాయీకరణ వైపు తీసుకెళ్లడమేనని అన్నారు. వీటన్నిటిని వ్యతిరే కిస్తే కేంద్ర ప్రభుత్వం వైఖరికి మరియు తీసుకురావాలని చూస్తున్న విధానాలకు వ్యతిరేకంగా మార్చి 27న ఛలో ఢిల్లీ కార్యక్రమానికి కేంద్ర కమిటీ పిలుపునిచ్చిందని అన్నారు. మార్చి 27న జరగబోయే ఢిల్లీ కార్యక్రమానికి యుఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా నాయకులు శేఖర్, ప్రవీణ్, కర్ణాకర్, వికాస్ తదితరులతో కలిసి బయలుదేరారు.

# మామడ నూతన తహశీల్దార్ శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ



**అక్షరవిజేత మామడ:**

మామడ మండల తహశీల్దార్ గా జె.శ్రీనివాస్ రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు ఇక్కడ పనిచేసిన సుధాకర్ నిర్మల్ కలెక్టరేట్ కు సూపరిండెంట్ గా బదిలీ అయ్యారు.కలెక్టర్ కార్యాలయంలో సూపరింటెండెంట్ గా పనిచేసిన శ్రీనివాసరావు మామడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా సీనియర్ అసిస్టెంట్ హుస్సేన్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు తేజస్విని,మిరాజ్ మరియు కార్యాలయ సిబ్బంది ఆయనకు ఘనస్వాగతం పలికి సన్మానించారు.

# పాపన్నపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా కొత్త వెంకటేశం ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలుగా సరస్వతి



**అక్షరవిజేత,పాపన్నపేట**

పాపన్నపేట మండలం ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మండల కేంద్రమైన పాపన్నపేట లో మండల ఆర్యవైశ్య సంఘం సమావేశం సోమవారం నిర్వహించారు. మండలంలోని ఆర్యవైశ్యులందరు ఫ్యామిలీస్ కుటుంబాలతో సహా పెద్దఎత్తున హాజరై నూతన మండల ఆర్యవైశ్య సంఘం , ఆర్యవైశ్య మహిళా విభాగం నూతన కార్యవర్గానికి ఎన్నికలను నిర్వహించగా ఏకగ్రీవం అయ్యాయి. పాపన్నపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా, రిటైర్డ్ ఉపాధ్యాయులు కొత్త వెంకటేశం (లింగాయపల్లి), ప్రధాన కార్యదర్శిగా బెజుగం విఠలేశ్వర్ (పాపన్నపేట), కోశాధికారిగా గడ్డం రాజు (కొత్తపల్లి) తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలిగా కొత్త సరస్వతి, ప్రధాన కార్యదర్శి స్వప్న, కోశాధికారిగా జ్యోతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన కొత్త వెంకటేశం, బెజుగం విట్టలేశ్వర్, గడ్డం రాజు, సరస్వతి,స్వప్న,జ్యోతి తదితరులకు పలువురు ఆర్యవైశ్య సంఘం జిల్లా,మండల నేతలు,సభ్యులు శాలువాలు కప్పి,పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట,కొత్తపల్లి,చీకోడ్ పిఏసీయస్ ల సొసైటీ చైర్మన్ లు గునిశెట్టి మల్లేశం, త్యార్ల రమేష్, దత్తురాజు, పాపన్నపేట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గజవాడ రాజేశ్వర్, మరుమాల అశోక్,మన్నెం రాజ్ కుమార్, బెజుగం రవీందర్, శ్రీనివాస్, రాములు తదితరులు పాల్గొన్నారు.



# ఆశా వర్కర్ల అక్రమ అరెస్టుకు ఖండన

**ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి**



**అక్షర విజేత గజ్వేల్ :**

ఆశా వర్కర్స్ యూనియన్ మండల నాయకురాలు పోట్టోల్ల భాగ్య

ఆశావర్కర్ల సమస్యలపై చలో హైదరాబాద్ వెళుతుంటే మర్కూక్ మండల పరిధిలోని ఆశా వర్కర్లను ఉదయం 6 గంటల నుండి అక్రమంగా అరెస్టు చేశారని ఆశా వర్కర్ల సంఘం మండల నాయకురాలు పోట్టోల్ల భాగ్య తెలిపారు. ఈ సందర్భంగా భాగ్య మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలలో ఆశా వర్కర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. గతంలో హామీ ఇచ్చిన విధంగా 50 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఇవ్వాలని,ఆశా వర్కర్ల అందరికీ ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు రాణి, లక్ష్మి, లలిత,లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

# 26న వాహనాల వేలం

**జిల్లా ఎస్పీ కె నారాయణరెడ్డి**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

ఈ నెల 26వ తేదీన జిల్లా పోలీస్ స్టేషన్ల పరిధిలలో వదిలివేయబడిన,గుర్తు తెలియని 148 వాహనాలను సేకరించి డిటిసి లో డాంప్ చేయడం జరిగింది. ఇట్టి వాహనాలను ఈ నెల 26 వ తేదీన జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం(డిటిసి) బహిరంగ వేలం వెయ్యడం జరుగుతుంది అని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ వాహనాలలో ఏదైనా వాహనంపై ఎవరికైనా అభ్యంత ˆరం, యాజమాన్య హక్కులు లేదా ఆసక్తి ఉంటే, వారు జిల్లా ఎస్పీకి దరఖాస్తు చేసుకోవాలని, ఇట్టి వాహనాల వివరాలను జిల్లా పోలీస్ సోషల్ మీడియాలో కూడా అందుబాటులో ఉంచడం జరిగిందని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి అన్నారు.

# బీరప్ప జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ జిల్లా దారూర్ మండల పరిధిలోని ఎబ్బనూర్ గ్రామంలోని బీరప్ప ఆలయం వద్ద జరిగిన పూజ , జాతర కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆనంద్ మాట్లాడుతూ బీరప్ప ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ధారూర్ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి, వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్, సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, లక్ష్మయ్య, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కోటగుళ్లను సందర్శించిన ఇటలీ ఆర్కిటెక్చర్ బృందం



అక్షర విజేత, గణపురం:

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ను ఇటలీకి చెందిన రాబర్టొ ,మేఘా ఆధ్వర్యంలో ఇటలీ ఆర్కిటెక్చర్ బృందం సోమవారం సందర్శించారు. మొదట ఆలయంలో స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. రుద్రభిషేకం అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఇటలీ బృందం ఆలయ శిల్ప సంపదను తమ కెమెరాల్లో ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకు న్నారు. హైదరాబాదులో నూతనంగా నిర్మించనున్న ఒక మండపానికి నమూనా కోసం కోటగుళ్ళని సందర్శించినట్లు ఇటలీ బృందం తెలిపారు.

# రైతు హామీల అమలుకోసం ఉద్యమం

**అసెంబ్లీ ముట్టడికి ముందస్తు రైతుల అరెస్టు.**

అక్షర విజేత రాయికల్:




తెలంగాణ రాష్ట్రంలో రైతుల హక్కుల కోసం పోరాటం మిన్నంటుతోంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన రుణమాఫీ, పసుపుకు మద్దతు ధర, రైతు భరోసా వంటి హామీల అమలుకు డిమాండ్ చేస్తూ, రైతు ఐక్య వేదిక ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి రైతు నాయకులు పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలో,రైతు నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి,కుర్మ మల్లారెడ్డి,సుతారి తిరుపతి, బోడగం రాజు,జిల్లాల గంగారెడ్డి,నీలి తిరుపతి,ఓజ్జెల నరేష్, కల్లెడ అశోక్, కుర్మా రాము తదితరులు రైతులతో కలిసి అసెంబ్లీ ముట్టడికి సిద్ధమయ్యారు. అయితే పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా వీరిని అరెస్ట్ చేశారు.రైతు ఐక్య వేదిక నాయకులు ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ, రైతుల సమస్యలను పరిష్కరించే వరకు పోరాటాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే హామీల అమలుకు చర్యలు తీసుకోకపోతే, రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి తెరలేపుతామని హెచ్చరించారు.ఈ ఘటనతో రాష్ట్రవ్యాప్తంగా రైతుల్లో ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకున్నాయి.రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, లేకపోతే మరింత తీవ్రంగా ఉద్యమిస్తామని అన్నారు.

# టైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ జనరల్ బాడీ మీటింగ్

**- సిద్దిపేట జిల్లా టైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకాయల స్వామి**



అక్షర విజేత గజ్వేల్:

టైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో సెయింట్ మాజ్ స్కూల్,మలక్ పేట్,హైదరాబాద్ లో జిల్లా ప్రధాన కార్యదర్శిలతో ఆదివారం రోజు జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేయటం జరిగింది.ఈ సమావేశంలో అసోసియేషన్ భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా టైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మాస్టర్ చింతకాయల స్వామి పాల్గొనడం జరిగింది.టైక్వాండో అసోసియేషన్ ఆఫ్ సిద్ధిపేట జిల్లా ఆఫీలియేషన్ కూడా తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మాస్టర్ స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థిణీ,విద్యార్థులు,యువకులు మీరు నేర్చుకున్న ఓలంపిక్ రికాగ్నైస్డ్ టైక్వాండో విద్యకు సంబంధించిన సర్టిఫికెట్ మీయొక్క భవిష్యత్తులో ఉపయోగపడుతుంది.కావున ఈ క్రీడని ప్రతి ఒక్కరు తప్పకుండా నేర్చుకోవాలని తెలియజేశారు.ఈ



కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్టేట్ జనరల్ సెక్రటరీ వాహజ్ అలీ,స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం కృష్ణ,స్టేట్ ట్రెజరర్ మారుతీ తదితరులు పాల్గొనడం జరిగింది.

# క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

**ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్స్ మానుకొండి**

**బెట్టింగ్స్ పెట్టి డబ్బులు నష్టపోయి జీవితాలను నాశనం చేసుకోకండి**

**కోలుకోలేని విధంగా ఆర్థిక నష్టం జరిగితే చివరకు ఆత్మహత్య చేసుకుంటే కుటుంబాలు రోడ్డున పడతాయి జాగ్రత**



అక్షర విజేత సిద్ధిపేట

పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం నడుస్తున్న ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో చాలామంది యువత ఈజీగా డబ్బులు సంపాదించడం కోసం క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడటం జరుగుతుంది.యువత బెట్టింగ్స్ వేసి డబ్బులు నష్టపోయి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. క్రికెట్ బెట్టింగ్స్ వల్ల యువత ఆర్థికంగా దెబ్బతిని చివరికి సూసైడ్ చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, తమ కుటుంబాలు రోడ్డున పడతాయని తెలిపారు.యువత ఆలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఆన్లైన్ బెట్టింగ్ పై ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారుఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లల పై ప్రవర్తన నిఘా ఏర్పాటు చేయాలని పిల్లలు ప్రతి రోజూ వారు చేస్తున్న పనుల గురించి ఆరా తీయాలని సూచించారు.


పిల్లలు యువకులు ఎక్కడికి వెళు తున్నారు ఏం చేస్తున్నారు తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలి.క్రికెట్ మ్యాచ్ ప్రారంభమైన తర్వాత పిల్లల్లో ఏదైనా మార్పు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.యువకులు క్రికెట్ బెట్టింగ్ మాయలో పడవద్దని జీవితాలు నాశనం చేసుకోవద్ద ని సూచించారు.క్రికెట్ బెట్టింగ్ పాల్పడం కూడా అత్యంత ప్రమాదకరం, నేరం అని వినోదం కొరకు ఆడే ఆటను వినోదముగానే చూడాలనీ, అంతే కాని ఇలాంటి వాటిలో ఇరుక్కొని యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు.క్రికెట్ బెట్టింగ్, ప్లేయింగ్ కార్డ్స్, బెట్టింగ్ యాప్స్ పట్ల, అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా నిర్వహించిన, కార్యక్రమాలకు పాల్పడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కన్నుల పండుగగా స్వయంభూ శ్రీ గిరి లక్ష్మి నరసింహ స్వామి కల్యాణ మహోత్సవ వేడుకలు



అక్షర విజేత గజ్వేల్:

గజ్వేల్ నియోజకవర్గం శ్రీ గిరిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ స్వయంభూ శ్రీ గిరి లక్ష్మి నరసింహ స్వామి కల్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ప్రతి ఏటా నిర్వహించే ఈ కళ్యాణ మహోత్సవ వేడుకలకు భక్తులు ఆయా ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చి తమ మొక్కులు తీర్చుకుంటారు.మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆలయానికి ముఖ్యఅతిధిగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము లో ఒకే రేఖపైన వెలసిన మూడు దేవాలయాలు అయినా యాదగిరి, నాచాగిరి, శ్రీగిరి క్షేత్రాలని , అందులోనే భాగంగా నేడు శ్రీగిరి పల్లి గ్రామంలో స్వయంభూగా వెలిసిన శ్రీ గిరి లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం ఎంతో మహిమగల దేవాలయం అని, ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా స్వామి వారి కల్యాణమహోత్సవం నిర్వహించడం.సంతోశకరమైన విషయం అని, తెలంగాణ వచ్చాక తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలయాల అభివృద్ధి కి ఎంతగానో కృషి చేశారాని ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ చంద్రమోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, పొట్ట యాదగిరి, రాజేశం, శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను వెంటనే అమలు చేయాలి





**అక్షర విజేత గజ్వేల్ :**

గత రెండు రోజులుగా ఈదురు గాలులు వడగండ్ల వానతో నష్టపోయిన గజ్వేల్ పట్టణానికి చెందిన కుక్కల నర్సింలు సర్వేనెంబర్ 75 లోని మొక్కజొన్న పంట పూర్తిగా నేలమట్టం అయింది. ఈ నేపథ్యంలో సిద్దిపేట జిల్లా బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నష్టపోయిన పంట చేనును పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఫసల్ బీమా యోజనను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి అన్ని పాలిత రాష్ట్రాలలో అమలవుతున్న ఫసల్ బీమా యోజనను పథకాన్ని తెలంగాణలో అమలు చేయకపోవడం వల్ల ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రైతులకు తీవ్ర నష్టం జరుగుతుంది.

గతంలో కూడా బీజేపీ పక్షాన గత తెరాస ప్రభుత్వం పైన కూడా ఎన్నోసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయిన రైతులకు నష్టం తప్పలేదు. కనీసం కాంగ్రెస్ పాలనలో అయినా ఫసల్ బీమా యోజనను అమలు చేస్తారని రైతుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం నష్టపోయిన రైతుకు ఒక ఎకరానికి 40000 రూపాయలను నష్టపరిహారంగా వ్యవసాయ అధికారులు పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వం అందించాలని రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం

ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు యెల్లు రామిరెడ్డి మాదాడి జస్వంత్ రెడ్డి ,పిడుచెడు వెంకట్ రెడ్డి. కొన్నే రాజిరెడ్డి, బండారు మహేష్, మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు మేక ఉమా, సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి కోదండం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు పాలకొల్లు వెంకటరామ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మార్కంటి ఏగొండ , బిజెపి నాయకులు కొన్నే రాజశేఖర్ రెడ్డి, దుబ్బకుంట నరేష్ ,బజరంగ్దళ్ అనిల్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య కళ్యాణానికి గోటితలంబ్రాలు అందజేత రామదాసు భక్త మండలి



**అక్షర విజేత, గణపురం:**

గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో గత ఎనిమిది సంవత్సరాలుగా రామదాసు భక్త మండలి రామదాసు తిరుపతి తిరుపతమ్మ ఆధ్వర్యంలో ఎంతో భక్తి శ్రద్ధలతో గోటి తలంబ్రాలను ఏప్రిల్ 6న భద్రాచలంలో అంగరంగ వైభవంగా జరిగే శ్రీరామనవమి భద్రాద్రి రామయ్య కళ్యాణానికి స్వంతంగా పండించిన వడ్లను వివిధ ప్రాంతాలకు పంపించి శ్రీరామ భక్తులతో ఒలిపిచ్చి తిరిగి సేకరించి తలంబ్రాలను భద్రాచల రామాలయ అధికారులకు అంగరంగ వైభవంగా భక్తుల కోలాటాల నడుమ అందించడం జరిగింది. రాములా వారి నిత్య అన్నదాననికి బియ్యం కూడా అందించారు. భవిష్యత్ తరం కోసం సనాతన ధర్మాన్ని పరిరక్షించాలి అనే సంకల్పంతో ఇంత మంచి కార్యక్రమంలో పట్టుదలతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంచేసినరామభక్తులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ షాక్ తో మరణించిన బట్టి బాలయ్య కుటుంబానికి ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

**ఈఆర్సి విద్యుత్ నియంత్రణ మండలి సలహా సభ్యులు పట్లోళ్ల శశిధర్ రెడ్డి**

**అక్షరవిజేత, పాపన్నపేట**

మండల కేంద్రమైన పాపన్నపేటలో పొలం పనులు చేసుకుంటుండగా ప్రమాదవశాత్తుగా విద్యుత్ షాక్ తో మరణించిన బట్టి బాలయ్య కుటుంబానికి ప్రభుత్వం, విద్యుత్ అధికారులు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ఈఆర్సీ విద్యుత్ నియంత్రణ సలహా మండలి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు. పాపన్నపేట గ్రామానికి చెందిన బట్టి బాలయ్య పొలాన్ని కౌలుకు తీసుకొని సాగుచేస్తూ వ్యవసాయ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మరణించారని, వీరి కుటుంబాన్ని తక్షణమే ఆదుకోవడానికి విద్యుత్ అధికారులు నష్టపరిహారం చెల్లించె విధంగా ప్రతిపాదనలను సత్వరమే ప్రభుత్వానికి అందజేయాలని సూచించారు. బాలయ్య మరణం పట్ల శశిధర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తాను మెదక్ శాసనసభ్యులుగా ఉన్న సమయంలో బట్టి బాలయ్య సతీమణి కిష్టమ్మకు ఏడుపాయల పాలకమండలి సభ్యురాలుగా చోటు కల్పించానని గుర్తు చేశారు. బాలయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నట్లు శశిధర్ రెడ్డి పేర్కొన్నారు.

## గరిడేపల్లిలో చలి వేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీడీవో ఎంపీడీవో ఆర్ సరోజ



**అక్షర విజేత గరిడేపల్లి**

గరిడేపల్లి మండల పరిధిలోని స్థానిక పోలీస్ స్టేషన్ ముందల చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీడీవో ఆర్ సరోజ రిబ్బన్ కటింగ్ చేసిన తర్వాత వారు మాట్లాడుతూ మంచి నీటిని తాగి ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలని ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు ఇట్టి చలివేంద్రాన్ని గరిడేపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అయినది ఇట్టి కార్యక్రమానికి గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపుర అంజన్ రెడ్డి పి ఎస్ ఎస్ మాజీ చైర్మన్ బండా నర్సిరెడ్డి గరిడేపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారామ రెడ్డి గరిడేపల్లి గ్రామ కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## జై బాపు,జై భీమ్, జై సంవిధాన్



**అక్షర విజేత, మోర్తాడ్**

మోర్తాడ్ కమ్మర్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ లో సోమవారం జై బాబు జై భీమ్ జై సంవిధాన్ సన్నాహక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాల్కొండ నియోజకవర్గ పర్యవేక్షకుడిగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ పాల్గొని మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం రాజ్యాంగానికి ప టపడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందని రాజ్యాంగ రచయిత అంబేద్కర్ పై స్వాతంత్ర ఉద్యమం రథసారథి మహాత్మా గాంధీపై నీచంగా వ్యాఖ్యలు చేస్తుందని ప్రజలు ఉమ్మడిగా మరో సత్యాగ్రహాన్ని చేయాలని రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపునివ్వడంతో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సూచనల మేరకు గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పెద్దమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలి

**సిద్దిపేట ఏసిపి మధు**



సిద్దిపేట జిల్లా హనుమాన్ నగర్ పెద్దమ్మ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా పెద్దమ్మతల్లిని సిద్దిపేట ఏసిపి మధు, టూ టౌన్ సీఐ ఉపేందర్ లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎసిపి మధు టూ టౌన్ సిఐ ఉపేందర్లను పెద్దమ్మ దేవాలయం సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎసిపి మద్దు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుర్భిక్షంగా ఉండాలని ,పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు జెట్టి తిరుపతి జట్టు రాజేష్,బాలయ్య,యాట యాదగిరి యాట రాజేష్,యమధర్మ రాజు మనోజ్ మహేష్ శ్రీనివాస్ రాకేష్ యాదగిరి, నర్సింగారావు, కొంతం శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## రామంచ గ్రామంలో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ



**అక్షర విజేత: చిగురుమామిడి:**

చిగురుమామిడి మండలంలోని రామంచ గ్రామంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో ఎంఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద మంజూరైన సీసీ రోడ్డు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటి రెడ్డి రాంగోపాల్ రెడ్డి,బిజెపి మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ , బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గర్దస్ సతీష్ మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్ సీనియర్ నాయకులు పైసా మల్లయ్య కంటే శ్రీనివాస్ బీజేవైఎం నాయకులు సిద్దెంకి అనిల్ కళ్లెం రాంరెడ్డి శ్రీనివాస్ శ్రీకాంత్ నాగరాజు దొంత కర్ణకార్ అనిల్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగదేవపూర్ మండల కేంద్రంలో ఘనంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు జన్మదిన వేడుకలు

**బీజేపీ మండల అధ్యక్షులు దాసరి అయిలయ్య యాదవ్**

**అక్షర విజేత గజ్వేల్ :**

సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల కేంద్రంలో మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు పుట్టినరోజు సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు దాసరి అయిలయ్య యాదవ్ అధ్యక్షతన కేక్ కటింగ్ చేసి ఒకరినొకరు స్వీట్లు పంచుకొని బాణాసంచా కాల్చి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగదేవపూర్ మండల బీజేపీ అధ్యక్షులు దాసరి అయిలయ్య యాదవ్, మండల సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు, బీజేపీ కుటుంబం సభ్యులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి నివారణ చర్యలు తీసుకున్న ఎస్ఐ చలిగంటి నరేష్



**అక్షర విజేత గరిడేపల్లి**

సోమవారం గరిడేపల్లి ఎస్సై చలిగంటి నరేష్ , నేషనల్ హైవే ఏఈ నవీన్ సూర్యాపేట ఆర్టీవో సురేష్ రెడ్డి లు కలిసిజడ్చర్ల నుండి కోదాడ నేషనల్ హైవే లోని మండల కేంద్రమైన గరిడేపల్లి లో ఉన్నటువంటి నేషనల్ హైవే రోడ్ లో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలను పరిశీలించినారు. అట్టి ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు సూచించారు.

## గంజాయి ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

యాంటీ డ్రగ్స్ సోల్జర్స్ యొక్క సేవలు వినియోగించుకోవాలి



అక్షర విజేత సిద్ధిపేట

తెలంగాణ నార్కోటిక్ డ్రగ్ యాంటీ నార్కోటిక్ సోల్జర్ గా ఎంపికై శిక్షణ పూర్తి చేసుకొని వచ్చిన మంద జనార్ధన్, వడ్ల శ్రీనివాస్ సిద్దిపేట జిల్లా నుండి ఇరువురు శిక్షణ పూర్తి చేసుకుని వచ్చి సోమవారం రోజు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ,ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసినారు.

ఈ సందర్భంగా అభినందించి స్కూల్ లలో కాలేజీలలో ఇతర మాస్ ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలలో పోలీసులతో కలిసి పాల్గొనాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాగా చేయడానికి ప్రజలు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం చాలా ముఖ్యమని తెలిపారు. గంజాయి రహిత జిల్లాకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు కలిగివున్న విక్రయించిన వెంటనే డయల్ 100 సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని సూచించారు.

## పీఎం శ్రీగడ్డిపల్లి మోడల్ స్కూల్లో వ్యర్థాలకు వ్యతిరేకంగా ర్యాలీ




అక్షర విజేత గరిడేపల్లి

గడ్డిపల్లి మోడల్ స్కూల్లో పాఠశాల ఆవరణ చుట్టు ఉన్న పౌరులు, తమ ఇంటి చెత్తను మరియు ఇతర వ్యర్థాలను పాఠశాలల ఆవరణలో వేస్తున్నారు. జాతీయ సేవా పథకం లో భాగంగా, పౌర సమాజానికి స్పృహ కలిగించేలా,పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా, చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో "ప్రిన్సిపాల్ డా.జంపాల. ప్రసన్నకు కుమారి" మరియు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ చిన్న బాలయ్య మరియు ఉపాధ్యాయ సిబ్బంది ,,,, మల్లికార్జున్ రెడ్డి, రమేష్, నాగుల మీరా మరియు విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 10మందికి రూ.14,500/- వేలజరిమానా

అక్షర విజేత సిద్ధిపేట

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 10 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా లిఈరోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి 10 మందికి ? 14,500/-వేల రూపాయల జరిమాన విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## మల్లన్న స్వామి కళ్యాణోత్సవంలో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

అక్షరవిజేత,పాపన్నపేట

పాపన్నపేట మండలం తమ్మాయిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మల్లికార్జున స్వామి ఆలయంలో కళ్యాణోత్సవం వైభవంగాజరిగింది. కళ్యాణ మహోత్సవానికి మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తాడేపు సోములు, ఏడుపాయల దేవస్థానం మాజీ ఛైర్మెన్ బాలగౌడ్ , మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ పోలీస్ వెంకట్రాంరెడ్డి రెడ్డి, మండల మాజీ సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు జగన్, మాజీ ఎంపీపీ పవిత్ర దుర్గయ్య, మాజీ సర్పంచ్ లు శ్రీనాథ్ రావు, మర్రి లింగారెడ్డి, మల్లేశం, గ్రామ అధ్యక్షులు సుభాష్ రెడ్డి, నాయకులు అనిల్ రెడ్డి, శ్రీశైలం, సాయిలు, మనోహర్, రాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన గజ్వేల్ పోరు బాట పాదయాత్రలో మండల నాయకులు

**మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తాండ కనకయ్య గౌడ్**

**సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బబ్బురి మల్లేశం గౌడ్**



అక్షర విజేత గజ్వేల్:

గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం నుండి రాజ్ భవన్ వరకు నిర్వహిస్తున్న పాదయాత్ర లో భాగంగా సోమవారం రోజున పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు. ఈ పాదయాత్రలో మర్కూక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ కనకయ్య గౌడ్,జిల్లా ఉపాధ్యక్షుడు బబ్బురి మల్లేశం గౌడ్, ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మండల నాయకులతో వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను అసెంబ్లీ సమావేశాలకు హాజరుకానందున బర్తరాఫ్ చేయాలని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆంక్షరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యేగా గెలిచి తమకు కేటాయించిన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండకపోవడంతో నియోజకవర్గ ప్రజల దృష్ట్యా సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం నుండి రాజ్ భవన్ వరకు పోరుబాట పాదయాత్ర చేపట్టామని, పాదయాత్రలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలవడం జరిగింది అని అన్నారు. నర్సారెడ్డి తో పాటు మాజీ కార్పొరేషన్ చైర్మన్లు ఎలక్షన్ రెడ్డి,భూంరెడ్డి ఇతర నాయకులతో నియోజకవర్గ సమస్యల పట్ల రేవంత్ రెడ్డి మాట్లాడారని అన్నారు. మల్లన్న సాగర్,కొండ పోచమ్మ రిజర్వాయర్ నిర్వాసితుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు. సమస్య పట్ల సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి నెల రోజుల్లో నిర్వాసితులతో సమావేశం ఏర్పాటు చేసి, చర్చిద్దామని వారిని అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ శ్రేణులతో ఆయన కరాచలనం చేశారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి, మర్కూక్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు సుగుణాకర్ రెడ్డి,క్రాంతి కుమార్,తిరుపతిరెడ్డి,శ్యాంసుందర్,సత్యనారాయణ,కృష్ణ,భిక్షపతి,గోవర్ధన్,కొండల్ రెడ్డి, సుధాకర్,లక్ష్మణ్,కిషన్,అశోక్ తదితర కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని సన్మానించిన పోపా కార్యవర్గ సభ్యులు



అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి పట్టణానికి బదిలీ పై వచ్చిన ఎస్సై మామిడాల సురేందర్ ను చొప్పదండి పోపా కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు .

ఇందులో భాగంగా కరీంనగర్ పోపా అధ్యక్షులు పొలు సత్యనారాయణ , చొప్పదండి మండల ఉపాధ్యక్షులు మంచీకట్ల లక్ష్మీపతి, చిప్ప ఒదయ్య, అసోసియేట్ అధ్యక్షులు మంచాల మోహన్, కార్యవర్గ సభ్యులు బోద్దుల స్వామి, కొండ మహేశ్ బెయిరి మల్లేశం ఉడుత గుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

అక్రమంగా నిలువ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం పట్టుకున్నట్లు టాస్క్ ఫోర్స్ ఇన్స్ పెక్టర్ అంజయ్య తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు నగరంలోని వీక్లీ మార్కెట్ లోని శ్రీ సాయి కిరాణా షాప్ పై టాస్క్ ఫోర్స్, స్పెషల్ పార్టీ సిబ్బంది ఆధ్వర్యంలో దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో 20 క్వింటాళ్ళ పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ బియ్యం విలువ సుమారు లక్ష రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. దుకాణ యజమానికి తదుపరి చర్యల నిమిత్తం వన్ టౌన్ ఎస్‌ఎచ్‌ఓకు అప్పగించినట్లు తెలిపారు.

## రవి మాదిగను సన్మానించిన కల్వకుల్ గ్రామస్తులు



అక్షర విజేత మహేశ్వరం

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కల్వకోలు గ్రామంలో ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధికార ప్రతినిధి ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ, తన సొంత గ్రామమైన కల్వకోలు గ్రామంలో పద్మశ్రీ గ్రహీత వర్గీకరణ సాధించిన వీరుడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాది అన్న నాయకత్వంలో 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం ధర్నాలు దీక్షలు రోడ్ల దిగ్బంధం రాస్తారోకలు అనేక బహిరంగ సభ లు అన్న, ఇచ్చిన పిలుపుమేరకు ప్రతీ కార్యచరణ చేస్తూ అనేకమంది మాదిగ యువకిశోర్లు మాదిగ మహిళలు ప్రాణ త్యాగాల ద్వారా ప్రభుత్వాల మెడలు వంచి ఏబిసిడి వరికను సాధించుకోవడం జరిగింది ఈ సందర్భంగా తన సొంత గ్రామమైన కల్వకోలు గ్రామంలో తన బక్కని కుటుంబ సభ్యులు కుల పెద్దలు ఎమ్మార్పీఎస్ నాయకులు యువకులు అందరు కలిసి పూలమాలతో శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్నవారు బక్కని రవీందర్ బక్కని అశోక్ బక్కని రాజు సిద్ధులు అచ్చి సుమన్ శ్రీశైలం నాగేందర్ బన్నీ అరవింద్ చిన్న రమేష్ తదితరులు పాల్గొన్నారు,

## గిరిరాజ్ కళాశాల ఎస్సీ హాస్టల్ కు నూతన భవనం నిర్మించాలి

కలెక్టర్‌కు పిడిఎస్ యు వినతి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :



గిరిరాజ కళాశాల ఎస్సి హాస్టల్ కు నూతన భవన నిర్మించాలని జిల్లా కలెక్టర్ కు పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారం రాజేశ్వర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం రాజేశ్వర్ మాట్లాడుతూ గిరిరాజ్ కళాశాల ప్రాంగణంలో ఉన్న ఎస్సీ హాస్టల్ చాలా సంవత్సరాల క్రితం కట్టిందని , శిధిల వ్యవస్థకు చేరుకొని పైఉచ్చులు ఉడుతూ విద్యార్థులపై పడుతున్నటువంటి పరిస్థితి నెలకొందని, విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న పరిస్థితి ఉంది, వెంటనే నూతన బిల్డింగ్ మంజూరు చేసి సమ్మర్ లో పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నిజామాబాద్ నగరంలో వేలమంది ఎస్సీ విద్యార్థులు వివిధ రకాల చదువులు చదువుతున్నారని , ప్రస్తుతం ఎస్సీ పోస్ట్ మెట్రిక్ బాయ్స్ విద్యార్థులకు రెండు హాస్టల్ మాత్రం ఉన్నాయని, హాస్టల్ సౌకర్యం లేనందువలన విద్యార్థులు ప్రైవేట్ హాస్టల్స్, రూములలో ఉంటున్నారని కావున మరొక ఎస్సీ హాస్టల్ ఎస్సి(సి ) కట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు మనోజ్, సాయికిరణ్,గౌతం, చరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అడ్వకేట్ ఇజ్రాయిల్ హత్య

**హంతకులను కఠినంగా శిక్షించాలి కేఎల్ఆర్**
**కాంగ్రెస్ పార్టీకి.. న్యాయవాద వృత్తికి తీరని లోటు**

అక్షర విజేత మహేశ్వరం




కాంగ్రెస్ సీనియర్ నాయకులు, న్యాయవాది ఇజ్రాయిల్ ను అతికిరాతంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు.ఆయన మృతికి కేఎల్ఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ఉదయం వాకింగ్ కు వెళ్తున్న సమయంలో దుండగులు కత్తితో దాడి చేసి చంపటం దారుణమన్నారు. ఇజ్రాయిల్, పై దాడి చేసి హత్య చేసిన నిందితులను వారి వెనుక ఉన్న వారిని కఠినంగా శిక్షించాలని పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.పార్టీ సీనియర్ నాయకులు హత్యకు గురికావటం కాంగ్రెస్ కు తీరని లోటని కేఎల్ఆర్, ఆవేదన వ్యక్తం చేశారు.వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇవ్వాలని కోరారు. ఇజ్రాయిల్ కుటుంబానికి ఎల్లవేళ్లలా అండగా ఉంటానని కిచ్చెన్న హామీ ఇచ్చారు.

# రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని కలిసిన మహాత్మా జ్యోతి రావు ఉత్సవాల కమిటీ



అక్షర విజేత రాజేంద్రనగర్

మహనీయుడు మహాత్మా జ్యోతి రావు పులే-2025 ఉత్సవాల కమిటీ వారు రాజేంద్రనగర్ శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్ ని సోమవారం ఉదయం మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఉత్సవాలకు అన్ని విధాలుగా సహాయక సహకారాలు ఉంటాయని ఘనంగా నిర్వహించాలని కమిటీ కి వారు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు కె కృష్ణమ చారి, మాజీ అధ్యక్షులు డి సత్యనారాయణ ముదిరాజ్, కర్ణం యాదయ్య ముదిరాజ్, అడికె అర్జున్, భంగి శ్రీను, మల్లికార్జున్ గౌడ్, ప్రస్తుత ఉత్సవాల అధ్యక్షులు బండారి శంకర్, ఉపాధ్యక్షులు నారామోని రాధకృష్ణ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముదుమాల శ్రీకాంత్, కోశాధికారి పుంజ్జాల శ్రీనివాస్ గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ బాబు రావు, కొండల్ ముదిరాజ్, యాదన్న, శ్రీనివాస్ గౌడ్, రాపోలు సత్తయ్య, భీక్షపతి, జగదీష్, బోయ రమేష్, వేముల రమేష్, వెంకటేష్, మల్లేష్ చారి, మజ్జిగ నరసింహ యాదవ్, చెరుకుల రవి, మమీళ్లా మహేష్, పుస్తకాల వంశీ తదితరులు పాల్గొన్నారు.

# తాండ టూలో ఎంపీపీస్ పాఠశాల విద్యార్థులకు భోజనశాల




అక్షర విజేత, దుండిగల్

కుత్బుల్లాపూర్ దుండిగల్ మున్సిపాలిటీ పరిధి 27వ వార్డ్ దుండిగల్ తాండ -2 లో ఎంపీపీస్ పాఠశాల భవనాన్ని భోజనశలాగా మర్చి పాఠశాల విద్యార్థులు ప్రశాంతంగా కూర్చొని తినడానికి వీలుగా భోజశాలను బిఎచ్ఈఎల్ కంపెనీ సౌజన్యతో ఏర్పాటు చేసారు. ప్రభుత్వ పాఠశాల పై మక్కువ, పేద విద్యార్థుల అభ్యున్నతిని ఆకాంక్షించే వ్యక్తి విద్యాభిమాని మాలోత్ భీమ్ సింగ్ నాయక్ చొరవతో నిర్మించారు. ఈ సందర్భంగా సోమవారం భోజనశాల భవనాన్ని సిఎస్ఆర్ ఫండ్ ప్రొఫెషనల్ భీమ్ సింగ్ నాయక్, మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఏదైనా సమస్య వస్తే తన దృష్టికి తీసుకొస్తే సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా పరిష్కరిస్తానని తెలిపారు. తాండ లో భోజనశాల విద్యార్థులకు ఏర్పాటు చెయడం చాలా సంతోషంగా ఉందని, మున్ముందు పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన వంతు కృషి చేసి ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ అడ్వాసిర్ ప్రవీణ్ గాడిలా, రవీందర్, అమర్ సింగ్, రాజు, ప్రవీణ్, లాల్ సింగ్, ప్రేమ్ సింగ్, వెంకటేష్ నాయక్, వెంకటేష్, కుమార్,హనుమంత్, శివ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిన్నింటి నారాయణరావు మరియు ఉపాధ్యాయులు ముకుంద రెడ్డి, గోపాల్, రవి,యువకులు, మహిళా మండలి సభ్యులు విద్యావేత్తలు, విద్యార్థులు తదితరులు పాలుకొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభ పోస్టర్ల ఆవిష్కరణ



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణరంగ కార్మిక సంఘం (టీయుసీఐ) రాష్ట్ర 3వ మహాసభ పోస్టర్లను టీయుసీఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రామిక భవన్, కోటగల్లి వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీయుసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ఆర్థిక, ఆరోగ్య భద్రత కరువైందన్నారు. రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులందరికీ లేబర్ కార్డులు అందించాలన్నారు. భవన నిర్మాణ రంగ కార్మికుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డు ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలను పెంచాలన్నారు. కార్మికులందరికీ బైకులను అందజేయాలన్నారు. ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రైవేటు కంపెనీలకు అప్పగించే ప్రయత్నాలను ఆపాలన్నారు. సంక్షేమ బోర్డులో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించుకోవడం రాష్ట్ర మహాసభలో చర్చించి, భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకుంటారన్నారు.

ఈనెల 25న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ ప్రగతిశీల భవన %ఙ% ఇతర నిర్మాణరంగ కార్మిక సంఘం (టి యు సి ఐ) రాష్ట్ర 3వ మహాసభను జయప్రదం చేయాలని జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో టీయుసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నరేందర్ జిల్లా ఉపాధ్యక్షులు డి.రాజేశ్వర్, నాయకులు పి.రవి, డి.కిరణ్, సాయన్న,

# చాంద్‌ఖాన్ మక్తలో కోటి తలంబ్రాల దీక్ష

**భక్తితో వడ్లను ఓలిచి రామకోటి రామరాజుకు అందజేశారు**
**ఎన్ని జన్మల పుణ్యమో అని ఆనందాన్ని వ్యక్తం చేసిన భక్తులు**




అక్షర విజేత గజ్వేల్:

శ్రీరామనవమి నాడు కన్నుల పండుగగా జరిగే భద్రాచల రామయ్య కల్యానానికి తెలంగాణ రాష్ట్రం నుండి 250కిలోల గోటి తలంబ్రాలు అందించాలనే సంకల్ప దీక్షతో గ్రామ, గ్రామాన శ్రీకారం చుట్టింది గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ. అందులో భాగంగా సోమవారం రోజు వర్గల్ మండల్ చాంద్ ఖాన్ మక్త గ్రామంలో భక్తులు గోటితో వడ్లను ఓలిచి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు అందజేశారు. వారిచే రామనామ స్మరణ చేయించి రామనామం గురించి, భద్రాచల గోటి తలంబ్రాల యొక్క పవిత్రత గురించి అందరికీ జెలియజేశారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ రెండోసారి మా గ్రామానికి తలంబ్రాలు రావడం ఆనందంగా ఉందని ప్రతి సంవత్సరం ఇలాంటి అవకాశం కల్పించాలని భక్తులు రామకోటి రామరాజును కోరారు. మేము భద్రాచలం వెళ్లలేక పోయిన కూడా మేము చేతులతో ఓలిచిన ఈ గోటి తలంబ్రాలు వెళ్లడం ఆనందంగా ఉందని భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# ఉద్యోగుల సమస్యలపై కలెక్టర్‌కు టీజీఓ సంఘం వినతి పత్రం



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

టీజిఓ సంఘం ఆధ్వర్యంలో వివిధ ఎన్నికలలో విధులు నిర్వర్తించిన ఉద్యోగులకు,అధికారులకు ఒక నెల గౌరవ వేతనంను వెంటనే ఇప్పించాలని టీ.జి.ఓ. సంఘం అధ్యక్షులు అలుక కిషన్,కార్యదర్శి అమృత్ కుమార్ సోమవారం నిజామాబాద్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్ సానుకూలంగా స్పందించారు. వెంటనే సెక్షన్ ఆఫీసర్‌తో ఈ విషయాన్ని సమీక్షించి, ఆలస్యం చేయకుండా ప్రధాన ఎన్నికల అధికారి కి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ విషయంలో తీసుకున్న త్వరిత చర్యను తాము అభినందిస్తున్నామన్నారు. అదనంగా కలెక్టర్ కాంప్లెక్స్‌లో విద్యుత్ వినియోగాన్ని తగ్గించడానికి ఐడీఓసీలో సోలార్ ప్యానెల్‌లను ఏర్పాటు చేయాలని అభ్యర్థిస్తూ మరొక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ చొరవ ఇంధన సామర్థ్యం, స్థిరమైన పాలనా పద్ధతులకు దోహదం చేస్తుందన్నారు. అంతేకాకుండా ప్రస్తుతం కలక్టరేట్ ప్రాంగణం లో వాహనాలు నిలుపు స్థలం (పార్కింగ్) గురించి ఆందోళనలను లేవనెత్తామనితెలిపారు. ఇక్కడ వాహనాలు ప్రస్తుతం చాలా వేడి పరిస్థితులలో సరైన షెల్టర్ లేకుండా పార్క్ చేయబడు తున్నాయన్నారు. ఈ అసౌకర్యాన్ని మెరుగుపరచడానికి వాహనాలకు తగిన రక్షణ కల్పించడా నికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఉద్యోగుల ప్రయోజనం కోసం ఈ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవి సింగ్, చందర్, దండు స్వామి, గంగాధర్, రామస్వామి, గోవర్ధన్,కీర్థిరాజ్ పాల్గొన్నారు.

# ఎస్.సి కాలనీలో నీటి సమస్యకు పరిష్కారం నూతన బోర్ మోటార్ ఏర్పాటు.

**“”అక్షరవిజేత ఎఫెక్ట్””**

అక్షరవిజేత, రాయికల్:



ఈనెల 23న అక్షర విజేత పత్రికలో ప్రచురితమైన”” నీటి కొరత ఖాళీ బిందెలతో ఆందోళన”” కథనానికి స్పందించిన మండల పరిషత్ అధికారి సుష్మ, పంచాయతీ కార్యదర్శి దేవదాస్ పూర్తి వివరాల్లోజగిత్యాల జిల్లా రాయికల్ మండలం మూటపెల్లి గ్రామంలోని ఎస్.సి కాలనీలో 25 రోజులుగా నీటి కొరత సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ‘అక్షర విజేత పత్రిక’లో ప్రచురితం చేయగా, విషయం తెలుసుకున్న మండల పరిషత్ అధికారి సుష్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి దేవదాస్ వెంటనే స్పందించి కాలనీలో నూతన బోర్ మోటార్ అమర్చి, మంచినీటి సమస్యకు పరిష్కారం చూపారు.ఈ సందర్భంగా సమస్యను వెలుగులోకి తీసుకొచ్చిన అక్షర విజేత పత్రిక విలేకరికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# 26 నుండి ఇంటర్ బొటనీ,జూవాలజి, కామర్స్, కెమిస్ట్రీ,హిస్టరీ మూల్యాంకనం

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

ఈనెల 26వ తేదీ నుండి బొటని,జోవాలజీ,కామర్స్,హిస్టరీ,కెమిస్ట్రీ సబ్జెక్టుల మూల్యాంకనం ప్రారంభమవుతుందని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్ తెలియజేశారు. అధ్యాపకుల ఆర్డర్ కాపీలనుఇంటర్ బోర్డు ఆయా కళాశాల లాగిన్లలో నిక్షిప్తం చేసినట్లు తెలియజేశారు. వెంటనే తమ అపాయింట్మెంట్ ఆర్డర్లను డౌన్లోడ్ చేసుకొని 26వ తేదీన ఉదయం పది గంటలకు నిజామాబాద్ ఖిల్లా బాలుర జూనియర్ కళాశాల వద్ద మూల్యాంకన కేంద్రంలో అధ్యాపకులు రిపోర్టు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ,ప్రైవేటు,ఎయిడెడ్,ఆయా గురుకుల కళాశాల ల ప్రిన్సిపాల్ లు వెంటనే అధ్యాపకులను రిలీవ్ చేయాలని ఆదేశించారు. ప్రైవేట్ ప్రిన్సిపాల్ లు వెంటనే మూల్యాంకనం ఆర్డర్ కాపీలు వచ్చిన అధ్యాపకులను విధుల నుండి రిలీవ్ చేయనట్లయితే ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు కఠినమైన చర్యలు తీసుకుంటామని ఇంటర్ విద్య అధికారి స్పష్టం చేశారు. నాట్ అప్పాయింట్డ్ లిస్టులో ఉన్న అధ్యాపకుల ను కూడా మూల్యాంకనం విధుల్లోకి తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు.

# పాములపర్తి.హెచ్.డబ్ల్యు పాఠశాలకు నూతన భవనం మంజూరు చేయాలి

**- జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన కొండనోళ్ళ నరేష్**

అక్షర విజేత గజ్వేల్:




సిద్దిపేట కలెక్టరేట్ ప్రజావాణిలో సోమవారం రోజు కలెక్టర్ ను గ్రామ యువకుడు కొండనోళ్ళ నరేష్ కలిసి ఎంపీపీఎస్ పాములపర్తి.హెచ్.డబ్ల్యు పాఠశాలకు నూతన భవనం త్వరగా మంజూరు చేయాలని వినతి పత్రం అందజేయడంజరిగింది.గత సంవత్సరం ఆగస్టు లో మర్కుక్ మండల ఎంఈఓ కు గ్రామస్థులు నూతన పాఠశాల భవంతి కోసం వినతిపత్రం ఇవ్వడం జరిగిందని,కానీ ఈ విషయం మీద ఇప్పటి వరకు ఎటువంటి కార్యాచరణ చేయక పోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందికరమైన పరిస్థితులలో చదువు కొనసాగిస్తున్నారు. కాబట్టి జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని ఎంపీపీఎస్ పాములపర్తి.హెచ్.డబ్ల్యు పాఠశాల కు నూతన భవనం అతి త్వరలో మంజూరు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది అని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థుల పరిస్థితులు చూసి సామాజిక కార్యకర్తగా వినతి పత్రం అందజేసినందుకు పలువురు గ్రామస్తులు అభినందించారు.

# పంచాయతీ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ) ఆధ్వర్యంలో నిజామాబాద్ కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ రమేష్,జిల్లా నాయకులు బి.మురళిమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,750 గ్రామపంచాయతీలో 60 వేల మందికి పైగా పంచాయతీ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని వారికి గత ఆరు నెలలుగా జీతాలు రాకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంచాయతీ కార్మికులకు ప్రతి నెల 5వ తారీఖు లోపు జీతాలు ఇస్తామని హామీ ఇచ్చి 18 నెలలు గడుస్తున్న ఇంతవరకు కార్మికులకు జీతాలు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. గత పోరాటాల ఫలితంగా జనవరి నెల నుండి కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల 5వ తారీఖున జీతాలను వారి ఖాతాలో వేస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం మూడు నెలలు గడుస్తున్నా ఇంతవరకు హామీని అమలు చేయకపోవడం దారుణమని అన్నారు. కార్మికులకు ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యంతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్ గా 5 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగుల తరహా 30 శాతం పి ఆర్ సి అమలు చేయాలని జీవో నెంబర్ 51 సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి పంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారంగా 16,500 వేతనాన్ని ఇవ్వాలి జన శ్రీ బీమాను వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని ప్రభుత్వానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా నాయకులు సత్యమ్మ, నాయకులు అరవింద్, రాజేశ్వర్, పంచాయతీ కార్మికులు మహేష్, రాము, ,చింటూ, సురేష్, బాలు, నరేష్, గంగాధర్, భోజన్న, నరేష్, శ్రీకాంత్, రమేష్, లింగం, రాజేశ్వర్, భోజన్న, సాయిలు,దుర్గ తదితరులు పాల్గొన్నారు.



